# ముఖ్యమంత్రి కార్యాలయము

# తెలంగాణ ప్రభుత్వము

పత్రికా ప్రకటన-4 తేదిః 04.9.2014.

సాఫ్ట్‌వేర్ రంగం ఎక్కువగా విస్తరిస్తున్న ఆదిభట్ల ప్రాంతంలో పూర్తి స్థాయి పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశాలు జారీ చేశారు. ఎనిమిది వేల మంది మహిళా ఉద్యోగులతో పాటు వేల మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు పనిచేస్తున్న ప్రాంతం కాబట్టి అక్కడ పోలీస్ స్టేషన్ అవసరముంది అన్నారు. వెంటనే పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డిజిపి అనురాగ్‌శర్మను ఆదేశించారు. టిసిఎస్ సిఇఒ చంద్రశేఖరన్, వైస్ ప్రెసిడెంట్ వి.రాజన్న, ఐటి శాఖ కార్యదర్శి హరిప్రీత్ సింగ్ గురువారం ముఖ్యమంత్రితో సచివాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టిసిఎస్ ప్రతినిధులు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఇప్పటికే హైదరాబాద్‌లో 26 వేల మంది తమ సంస్థలో పనిచేస్తున్నారని, త్వరలోనే మరో 28 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించారు. టాటా కన్సల్టెన్సీ సర్వీస్ ప్రపంచ వ్యాప్తంగా శాఖలు కలిగి వుందని, హైదరాబాద్ ప్రపంచంలోనే 4వ అతిపెద్ద సంస్థ అని వారు ముఖ్యమంత్రికి చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ టిసిఎస్ తెలంగాణలో ఎంతో మంది యువకులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తోందని, తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో కూడా టిసిఎస్ సేవలు వినియోగించుకొంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజినెస్ ఫ్రెండ్లి, ఇండస్ట్రీయల్ ఫ్రెండ్లి ప్రభుత్వం ఉంది కాబట్టి ఇక్కడ పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. టిసిఎస్ భవిష్యత్తులో చేసే అన్ని రకాల వ్యాపార విస్తరణ కార్యక్రమాలకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని చెప్పారు.

---

సిపిఆర్ఓ టూ సిఎం